Downloaded from www.tsupdate.in

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21

**తరగతి: 6** **తెలుగు (ప్రథమ భాష)**

## అభ్యాస కృత్యాలు

### భాషను గురించి తెలుసుకుందాం

1. కింది పేరాలో విభక్తి ప్రత్యయాలున్నాయి. వాటిని గుర్తించి రాయండి

బతుకమ్మను పూజించడమంటే ప్రకృతిని పూజించడమే. గౌరీదేవిని కొలువడం బతుకమ్మ పండుగలో అంతర్భాగం. బతుకమ్మను పేర్చడం కళాత్మక నైపుణ్యం. బతుకమ్మపాటలు అనుబంధాలకు నిలయాలు. చేతులతో చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. ఆ చప్పట్లు లయాత్మకంగా ఉంటాయి. పాటలందు పౌరాణిక, వర్తమాన సంఘటనలుంటాయి. అందుకొరకు గ్రామాల్లో ప్రజలు బతుకమ్మపండుగను చాలా ఘనంగా జరుపుకుంటారు. రావమ్మ! బతుకమ్మ! సంపదను ఇవ్వమ్మ! అంటూ పూజలు చేస్తారు. ఆ పూజల వల్ల ఫలితాన్ని పొందుతారు.

| పదం | | విభక్తి ప్రత్యయం | విభక్తి పేరు |
|---|---|---|---|
| ఉదా: బతుకును | = | ను | ద్వితీయావిభక్తి |
| అ. | | | |
| ఆ. | | | |
| ఇ. | | | |
| ఈ. | | | |
| ఉ. | | | |
| ఊ. | | | |

2. కింది ఖాళీలను సరియైన విభక్తి ప్రత్యయాలతో పూరించి అవి ఏ విభక్తో రాయండి.

ఉదా॥ చెరువు నందు నీరు నిండుగా ఉన్నది ( సప్తమీ విభక్తి )

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

అ. చదువు ............. మూలం శ్రద్ధయే. ( )

ఆ. చేసిన తప్పు ............. ఒప్పుకునేవారు ఉత్తములు. ( )

ఇ. కడుపులో విషం ఉన్నవారు కాలనాగు ........... ప్రమాదకారులు. ( )

ఈ. ఘటము ............. నీరు నిండుగా ఉన్నది. ( )

ఉ. దేశభక్తులు దేశం ............. తమ సర్వస్వాన్ని త్యాగం చేశారు. ( )

ఊ. హింస ............. దేనిని సాధించలేం. ( )

ఋ. అతడు కుంచె ............. చిత్రాలు గీశాడు. ( )

ౠ. వాదాలు పెట్టుకోవడం .......... మనస్సు ప్రశాంతతను కోల్పోతుంది. ( )

ఎ. బాలిక ........... బహుమానాలు తీసుకోవడానికి వేదిక పైకి ఎక్కారు. ( )

ఏ. రైతు నాగలి .................. పొలం దున్నుతాడు. ( )

ఐ. చెరువు .................. బట్టలు ఉతుకొద్దు. ( )

ఒ. పెద్దలమాటల .................... గౌరవించాలి. ( )

ఓ. పసివాడు పాల .................. ఏడుస్తున్నాడు. ( )

ఔ. బాలబాలికలు స్వయంకృషి ................. పైకి రావాలి. ( )

క. సుస్మిత .................. మానస తెలివైనది. ( )

3. కింది వాక్యాల్లో ఉన్న అవ్యయపదాల కింద గీత గీయండి.

అ. “ఆహా! ఆ బంగారు లేడి ఎంత బాగున్నది.” అని సీత రాముడితో అన్నది.

ఆ. ఆశ ఉండాలి అట్లని అత్యాశ పనికిరాదు.

ఇ. ‘శభాష్’ అని కవి ప్రతిభను మెచ్చుకున్నారు.

ఈ. విజ్ఞానం మరియు వినోదం అందరికి అవసరం.

ఉ. అమ్మో! ఆ కుక్క కరుస్తుంది.

ఊ. ధనం సంపాదించాలి, అయితే అందులో కొంత దానం కూడా చేయాలి.

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

# మూల్యాంకన కృత్యాలు

## భాషను గురించి తెలుసుకుందాం

1. కింది పేరాలో విభక్తి ప్రత్యయాలున్నాయి. వాటిని గుర్తించి, రాయండి.

రైతులతో కలుపుగోలుపుగా ఉంటూ గోపన్న తన బాధ్యతలను చక్కగా నిర్వహిస్తున్నాడు. అట్లాగే భద్రాచలంలోని రామచంద్రునికి వేళ తప్పక సేవలు కూడా చేస్తున్నాడు. రామకోటి రాయడం మానలేదు.

ఒకసారి రామకోటి పూర్తి చేసిన శుభ సమయంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాడు. వంట వాండ్లు పని ఎక్కువగా ఉండటం వలన ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు. ఇంతలో గంజి వార్చిన గుంటలో ఏదో శబ్దం అయ్యింది. శబ్దంతో పాటు కేక వినిపించింది. అందరూ గోపన్న కుమారుని కొరకు వెతికారు. గంజిలో పడింది వారి కుమారుడేనని గుర్తించారు.

| క్ర.సం. | పదం | విభక్తి ప్రత్యయం | విభక్తి పేరు |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | | | |
| 4 | | | |
| 5 | | | |

2. కింది ఖాళీలను సరైన విభక్తి ప్రత్యయాలతో పూరించి అవి ఏ విభక్తులో రాయండి.

ఉదా: సూర్యుని కొరకు జీవరాశులు వేచి ఉన్నవి. ( చతుర్థీ విభక్తి )

అ. పాట ............................ రాగం ముఖ్యం ( )

ఆ. ఒకరి ............................ ఒకరు ఘనులు ( )

ఇ. పూల ................... వాసన, అందరికీ ఆనందాన్ని కలిగిస్తుంది. ( )

ఈ. ............................ రామయ్యా! ఇటు రావయ్యా. ( )

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

3. కింది వాక్యాల్లో ఉన్న అవ్యయ పదాల కింద గీత గీయండి.

అ. ఆటలు ఆడుకోవాలి. అట్లని ఎప్పుడూ కాదు.

ఆ. మేధస్సు మరియు శ్రమ, రెండింటి కలయిక విజయాన్నిస్తుంది.

ఇ. ఆహా! ఎంత రుచిగా ఉన్నవి, ఈ పదార్థాలు.

ఈ. పిల్లలతో కాని పెద్దలతో కాని మర్యాదగా మాట్లాడాలి.

www.tsupdate.in

Downloaded from www.tsupdate.in